


# అందరికీ క్రీడలు

## క్రీడారంగంలో నూతన పాలసీని ప్రవేశపెట్టిన సీఎం చంద్రబాబు,డిఎస్‌డిఓ పి సురేష్ కుమార్

**అమలాపురం. నవంబర్ 6.( నవభూమి జిల్లా ప్రతినిధి)** క్రీడారంగానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా శాఖపై ఈ నెల 4వ తేదీన జరిగిన క్రీడా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు. క్రీడారంగము లో అందరికీ క్రీడలు నూతన పాలసీని విధాన నిర్ణయాలు తీసుకున్నారని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ముఖ్య శిక్షకులు పి సురేష్ కుమార్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర రాష్ట్రాల కంటే మిన్నగా ఎ.పి క్రీడా పాలసీని ప్రవేశపెట్టారని ఇందులో ఇప్పటి వరకు ఉన్న 2% క్రీడా రిజర్వే షన్లను 3% కి పెంచుతూ నిర్ణయం తీసుకున్నార న్నారు. తొలుత దీన్ని యూనిఫామ్ సర్వీసెస్ లో అమలు చేయాలని క్రీడలు" అనే విధానంతో నూతన క్రీడా పాలసీని ప్రతిపాదించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రాన్ని, అమరావతిని "క్రీడా హబ్" గా మార్చేందుకు వీలుగా స్పోర్ట్స్ ఫర్ ఆల్ , టాలెంట్ సెర్చ్ , స్పోర్ట్స్ ఎకో సిస్టం , గ్లోబల్ విజిబిలిటీ అనే నాలుగు ముఖ్య అంశాల ప్రాతిపదికన నూతన క్రీడా పాలసీని దీనిలో అందరికీ ఆటలు, ప్రతిభ గుర్తింపు, అత్యుత్తమ శిక్షణ సౌక ర్యాలు, ప్రోత్సాహకాలు, ఉద్యోగాలు, భద్రత, క్రీడా సంఘాల సమన్వయం, ప్రైవేటు రంగంతో కలిసి పనిచేయడం, జాతీయ అంతర్జాతీయ క్రీడల నిర్వహణ, క్రీడా పర్యాటకం మొదలైన అంశాలకు ప్రాధాన్యత కల్పించారని అన్నారు ముఖ్య ప్రతిపాదనలు:ఒలింపిక్స్ లో స్వర్ణ పతక విజేతకు రూ 75 లక్షలు ప్రోత్సాహకంగా ఇచ్చేవా రని దానిని రూ 7 కోట్లకు పెంచా రన్నారు.ఒలింపిక్స్ రజత పతక విజేతకు గతంలో రూ 50 లక్షలు ప్రోత్సాహకంగా ఇచ్చేవారని, దానిని రూ 5 కోట్లకు పెంచడం . జరిగిందని. ఒలంపిక్స్ కాంస్య పథక విజేతకు గతంలో రూ 30 లక్షలు ప్రోత్సాహకంగా ఇచ్చేవారని, దానిని రూ 3 కోట్లకు పెంచారన్నారు. ఒలింపిక్స్ లో పాల్గొన్న వారికి గతంలో రూ 5 లక్షలు గా ఉన్న ప్రోత్సాహకాన్ని రూ 50 లక్షలకు పెంచడం జరిగిందని. ఆసియా క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులు స్వర్ణ సాధిస్తే రూ 4 కోట్లు, రజితా నికి రూ 3 కోట్లు, కాంస్యానికి కోటి రూపాయలు, ఆసియా క్రీడలలో పాల్గొన్న వారికి రూ 10లక్షలు ప్రోత్సాహకాన్ని ప్రకటించారని ప్రపంచ ఛాంపియన్ షిప్ మరియు ప్రపంచ కప్ లలో పాల్గొని స్వర్ణం సాధించిన వారికిరూ 50 లక్షలు, రజతం సాధించి న వారికి రూ 35 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ 25 లక్షలు ప్రకటించారని జాతీయ పాఠశాలల క్రీడలలో ప్రతిభ చూపి స్వర్ణ పథకం సాధించిన క్రీడాకారు లకు రూ 10 లక్షలు రజిత పతకానికి రూ 5 లక్షలు కాంస్యం పథకం సాధించిన వారికి రూ 3 లక్షలు ప్రోత్సాహ కాలు ప్రకటించారని.అలాగే భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఖేలో ఇండియా క్రీడల ప్రతిభకు కూడా ప్రోత్సా హకాలు పెంచుటకు నిర్ణయిం చడం జరిగిందన్నారు. వీటి తోపాటు ఒలింపిక్స్ ఆసియా క్రీడల పథక విజేతలకు గ్రూ ప్-1 ఉద్యోగాలు,అమరావ తిని క్రీడానగరంగా రూపొందిం చడం తోపాటు, తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ లలో సమీకృత క్రీడా కాంప్లెక్స్ ఏర్పాటుకు నిర్ణయించార న్నారు, క్రీడా పాఠశాలలు, గిరిజన క్రీడా పాఠశాలలు నిర్వహించుటకు, మండల నియోజక వర్గ స్థాయిలలో క్రీడా వికాస కేంద్రాలు, గ్రామ పంచాయతీలలో క్రీడా మైదానాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారన్నారు దేశంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన లీగ్ పోటీలలో రాష్ట్ర%శీ% ప్రాతినిధ్యం, వహించనున్నద న్నారు. రాష్ట్రానికి వరంగా ఉన్న సముద్రతీరం, కొండలు, అడవులు, మొదలైన సహజ వనరులు వినియోగిస్తూ మౌంటైననీరింగ్, టైకింగ్, వాటర్ స్పోర్ట్స్, ట్రెక్కింగ్ వంటి సాహస క్రీడలు ఏర్పాటుకు నిర్ణయించారన్నారు..అన్ని క్రీడలను ప్రోత్సహించాలని నిర్ణయించడం జరిగింద న్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తుల ద్వారా క్రీడా రంగానికి మౌలిక సదుపాయా లు, శిక్షణ వసతులు కల్పనకు కృషి మొదలైన అంశాలతో క్రీడా పాలసీ రూపుదిద్దు కుందన్నారు.ఈ సమీక్షలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలకు రాష్ట్రంలో క్రీడాభివృద్ధి నూటికి నూరు పాళ్ళు తథ్యం అంటూ జిల్లాలోని క్రీడాధికారులు, క్రీడాశిక్షకులు, క్రీడాకారులు, క్రీడా సంఘాలు, క్రీడా ప్రేమికు లు మరియు క్రీడాభిమా నులు హర్షం వ్యక్తం చేస్తు న్నారని డి ఎస్ డి ఓ మరియు ముఖ్య శిక్షకు లు సురేష్ కుమార్ లు హర్షం వ్యక్తం చేశారు .

## ఇళ్ల పట్టాలు ఇచ్చి మౌలిక

# వసతులు కల్పించాలి

◆ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెల్ది భాగ్యశ్రీధర్




**నవ భూమి – బాపట్ల :** బాపట్ల నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన పేదల కాలనీలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెల్ది బాగ్య శ్రీధర్ డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ సమావేశం సీపీఐ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ పేదలు నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న కాలనీలకు మౌలిక వసతుల సదుపాయాలు కల్పించాలని,త్రాగు నీటి కుళాయిలు,సీసీ రోడ్డు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,మురుగు కాలవలు, అంగన్వాడీ కేంద్రాలు,పార్కులు,వీధి దీపాలు వంటి వసతులను సమకూర్చాలని కోరారు.సీపీఐ పార్టీ బాపట్ల నియోజకవర్గ కార్యదర్శి బక్క రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ప్యాడిసన్ పేట ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఎన్టీఆర్ గృహ సంకల్ప నగర్,మూలపాలెం ఎన్టీఆర్ గృహ సంకల్ప నగర్,బేతనీ కాలనీ ఎన్టీఆర్ గృహ సంకల్ప నగర్,మార్కెట్ యార్డ్ ఎదురు ప్రభుత్వ ప్రైవేటు భూములలో నివసిస్తున్న వారికి,వైయస్సార్ నగర్,డ్రైవర్స్ కాలనీలో నివసిస్తున్న వ్యవసాయ కూలీలకు అన్ని సదుపాయాలు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ కూలీలకు వందరోజుల పని కల్పించినట్లు పట్టణ ప్రాంత వ్యవసాయ కూలీలకు కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు మామిడి బత్తుల అశోక్,యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గర్జనను జయప్రదం చేయండి



2

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు



2

## గాలాయగూడెంలో ఘనంగా అయ్యప్ప భారీ బిక్ష కార్యక్రమం



**దెందులూరు నవంబర్ 6 నవభూమి** మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ అవరణలో గాలయ గూడెం గ్రామానికి చెందిన ప్రముఖులు దాత శ్రీ మణికంఠ కన్స్ట్రక్షన్స్ అధినేతలు గంటా కోటేశ్వరరావు అచ్చమ్మ దంపతులు ఆధ్వర్యంలో గాలాయగూడెం గ్రామం తో పాటు శివారు గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలదారులు 800 మందికి అల్పాహారం భిక్ష . వడ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయావరణలో భారీ అన్నదానం స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంటా సుబ్బారావు . పెద్ది శెట్టి నాని. తోట అశోక్. పూజారి రాంబాబు. అంబటి లక్ష్మణరావు. తదితరులు పాల్గొన్నారు

## చల్ల చింతలపూడి అంగన్వాడి కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు

**దెందులూరు నవంబర్ 6 నవభూమి** అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పాలు. గుడ్డు. పూర్తిస్థాయి లో పౌష్టికాహారం భోజనాలను సద్వినియోగం చేసుకుని గర్భిణీలు బాలింతలు వైద్య సలహాలు పొందుతూ చిన్నారులు ఆటపాటలతో కూడిన విద్యను నేర్చుకుంటూ ముందుకు వెళ్లాలని దెందులూరు అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ చిట్టమ్మ అన్నారు. బుధవారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామ సచివాలయం సమీపంలోని గౌడ వీధి అంగన్వాడీ కేంద్రం కోడ్ నెంబర్ 127 లో అంగన్వాడీ కేంద్రాలో మూడు నెలలు నిండిన గర్భిణీలకు అంగన్వాడీలో స్వాగతం పలుకుతూ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ రోక్కం జయ రత్నకుమారి. అంగన్వాడీ శ్రీ శిశు సంక్షేమ శాఖ కేంద్రంలో సంప్రదాయబద్ధంగా గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు.



### మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ ఆధ్వర్యంలో

# ఆత్మీయ సమ్మేళనం

**దెందులూరు నవంబర్ 6 నవభూమి** ఏలూరు మాజీ ఎంపీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోటగిరి శ్రీధర్ బాబు ఏలూరు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వైసీపీ ముఖ్య నాయకులకు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన సొంత గ్రామంలోని ఈస్ట్ యడవల్లి గ్రామంలోని ఆయన నివాసంలో మాజీ ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ . అయన సొంత గ్రామం ఈస్ట్ యడవల్లి లో ఏర్పాటు చేసిన ఆత్మీయా సమ్మేళనంలో పాల్గొన్న ఏలూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు . ఏలూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన కారుమూరి సునీల్ దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొటారు అబ్బయ్య చౌదరి ఏలూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జయప్రకాష్ ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే పుప్పాలా వాసుబాబు . చింతలపూడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజు . నూజివీడు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు నాయిని తదితరులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలు చర్చించారు ఈ



సందర్భంగా కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసి ప్రజా జీవితంలో మంచిగా ఉందామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరం కలిసి పనిచేద్దామని కోటగిరి శ్రీధర్ బాబు అన్నారు

# ఆదివాసి గర్జనను జయప్రదం చేయండి

◆ ఆదివాసి సంక్షేమ పరిషత్, ఆదివాసి జేఏసీ నాయకుల పిలుపు



**బుట్టాయిగూడెం నవభూమి న్యూస్ :** బుట్టాయిగూడెం మండలం దొర మామిడి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ సర్పంచ్ తెల్లం రాముడు అధ్యక్షతన ఆదివాసి సంక్షేమ పరిషత్ , ఆదివాసి జేఏసీ, ఆదివాసీ సర్పంచుల సంఘం ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ది.16.11.2024 తేదీన బుట్టాయిగూడెం కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్, ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ, ఆదివాసీ సేన, ఆదివాసి మహాసభ, ఆదివాసి కొండరెడ్ల సంఘం, ఆదివాసి యువజన సంఘం, ఆదివాసి రైతు సమాఖ్య, ఆదివాసీ విద్యార్థి పరిషత్ ఆదివాసి నిరుద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివాసి గర్జన భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కాకి మధు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియమాలు చట్టం చేసేంతవరకు, ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించేంతవరకు ఈ ప్రభుత్వంపై నిరసన కొనసాగుతుందని, ముఖ్యమంత్రి తన హామీని నిలబెట్టుకోకపోతే ఆదివాసీలు యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాస రావు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంత ఎమ్మెల్యేలందరూ తక్షణం టిఏసి ఏర్పాటు కొరకు కృషి చేయాలని, గవర్నర్ ని కలిసి షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం వెంటనే చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కార్యదర్శి తెల్లం లక్ష్మణరావు, ఆదివాసి జేఏసీ నాయకులు సోదం ముక్కయ్య, సర్పంచులు కుంజా వెంకటేశ్వరరావు, జోడే సత్య దుర్గ ప్రసాద్, మాలసి వెంకన్న బాబు, బన్నే బుచ్చిరాజు, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు రవ్వా బసవరాజు, పోడియం కొవ్వాడయ్య, మడకం చలపతిరావు,పూనెం వెంకటేశ్వరరావు, విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తెల్లం శ్రీనివాసరావు, పూసం శ్రీను, ఆదివాసీ యువజన సంఘం నాయకులు తాటి గోవిందరావు, పండు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా


# ఆధార్ కార్డులు రేషన్ కార్డులు మంజూరు చేయాలి

**నవభూమి – బాపట్ల :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆధార్, రేషన్ కార్డుల మంజూరుపై మండల తహసిల్దార్లతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుండి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఆధార్ కార్డులు లేక ఎస్టీలు నష్టపోతున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని జనన,కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికీ చేరవేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్,ఆర్డీవోలు,డిఎల్డిఓలు,తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ వెంకట మురళి



# టిడిపి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు టీటీడీ దేవస్థానంలో పాలక సభ్యులుగా అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నాం



**దెందులూరు నవంబర్ 6 నవభూమి** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం బీసీలకు అగ్ర భాగం ఇస్తూ నాయి బ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ దేశంలోనే అత్యంత పవిత్రమైన ప్రత్యేకమైన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యులుగా నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించి నందుకూ జీవితాంతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు రుణపడి ఉంటామని దెందులూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణుల సాధికార సంఘం విభాగం నియోజవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు (కొండా) అన్నారు. నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ అధ్యక్షులు వైద్యం శాంతారాం ను తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా దెందులూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వ రావు (కొండ) ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కృతజ్ఞతలు తెలుపుతూ మీడియా సమావేశం నిర్వహించారు

# దెందులూరు ఎస్సీ ఫిషర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్‌గా తోట డేవిడ్ రాజు



**దెందులూరు నవంబర్ 6 నవభూమి** దెందులూరు గ్రామ ఎస్సి ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ గా తోట డేవిడ్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .బుధవారం దెందులూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి ఎస్సీ మత్స్యకార సొసైటీ ఎన్నిక అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సొసైటీ ఎన్నికలు జరిగాయి. తోట డేవిడ్ రాజు ను ప్రెసిడెంట్ బేతాళ పాపారావును వైస్ ప్రెసిడెంట్ నేరెళ్ల లాజరు సెక్రటరీ డైరెక్టర్లుగా ఎంట్రు పాటి నూక రాజు. కొల్లా బత్తిన జయరాజు .గుడిపూడి ఎలీషా. కాకుర్ల జాన్ రాజు. నేతల ఏసు .తోటరాజు ఎన్నికయ్యారని ఆయన వివరించారు.

# ఓటరు క్యాంపులను వినియోగించుకోవాలి

## తాసిల్దార్ జి.వి సుబ్బారెడ్డి



**కొరిశపాడు నవంబర్ 6 (నవభూమి )** కొరిశపాడు మండలంలో ఈ నెల 9,10 వ తేదీలలో ప్రత్యేక ఓటరు క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ జీ.వి సుబ్బారెడ్డి బుధవారం తెలియజేశారు. 44 పోలింగ్ కేంద్రాలలో ఓటరు క్యాంపులు నిర్వహించబడతాయని ఆయన చెప్పారు. కొత్తగా ఓట్లు నమోదు చేసుకునేవారు, సవరణలు చేసుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని తాసిల్దార్ సుబ్బారెడ్డి కోరారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ క్యాంపులు నిర్వహించబడతాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే బీఎల్ఓ లకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని సుబ్బారెడ్డి తెలియజేశారు.

## రోడ్డు నిర్మాణ పనులను అట్టహాసంగా

# ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ





**ఎమ్మిగనూరు, నవంబర్ 06 (నవభూమి):** గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్క గుంత కూడా పూడ్చిన దాఖలు లేవని, గుంతల లేని ఆంధ్రప్రదేశ్ గా నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. ఎమ్మినూరు నియోజకవర్గ నందవరం మండల పరిధిలో ముగతి గ్రామంలో ముగతి తెదేపా నాయకులు మగతి ఈరన్నగౌడ్, భార్గవ్ యాదవ్, ఆధ్వర్యంలో రహదారి నిర్మాణ రోడ్డు పనులను ఎమ్మెల్యే బీవీ అటహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా సీఎం చంద్రబాబు నాయుడు గుంతల రోడ్లో నిర్మాణానికి 200 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. వైసీపీ విష ప్రచారాలు చేస్తుందని, వైసీపీ విష ప్రచారాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని, ఇందులో భాగంగానే దీపావళికి దీపం పథకాన్ని ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, టిడిపి ముగతి గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్, గొర్రెల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, మాజీ సర్పంచ్ బాలరాజు, మాజీ ఉపసర్పంచ్ తయన్న, బోయ దస్తగిరి, కడబురి,రంగన్న,గోవిందు, తులసిరామ్, ధనుంజయ్ టీడీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## నేరస్తులకు శిక్ష పడినప్పుడే

# బాధితుడికి న్యాయం

**బాపట్ల నవ భూమి :** నేరం చేసిన వ్యక్తికి చట్టపరంగా కోర్టులో శిక్ష పడినప్పుడే బాధితుడికి న్యాయం చేసినట్లని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. చీరాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 2017వ సంవత్సరంలో జరిగిన హత్యాయత్నం కేసులో ఆరుగురు నిందితులకు బుధవారం చీరాల అసిస్టెంట్ సేషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.సుధా నేరస్తులకు జైలుశిక్ష,జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ 2017న జూల్కై 14వ తేది చీరాల ముంతావారి సెంటర్‌లో హెూమ్ గార్డు వేంకటేశ్వర్లు ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తుండగా థామస్ పేటకు చెందిన బోనిగల శ్యాంబాబును ఇద్దరు వ్యక్తులు బండి వెనుకగా వచ్చి తన చేతిలో ఉన్న ఇనుప రాడ్డుతో తలపై కొట్టగా శ్యాంబాబు బండితో సహా క్రింద పడిపోయాడని అంతట ముద్దాయిలు బండి దిగి,చంపురా నా కొడుకుని అంటూ వారివద్ద ఉన్న కత్తులతో శ్యాంబాబుని గుండెలలో పొడిచినారని,అదిచూసిన హెూంగార్డ్ వెంకటేశ్వర్లు పెద్దగా కేకలు వేయగా నిందితులు మోటార్ సైకిల్‌ను వదిలి పారి పోయారు. హెూమ్ గార్డు వెంటనే పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేసి సమాచారం అందించగా పోలీస్ సిబ్బంది వచ్చి గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. హెూంగార్డ్ వేంకటేశ్వర్లు పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి చీరాల ఒకటవ పట్టణ సీఐ వి.సూర్యనారాయణ కేసు నమోదు చేసి ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా ముద్దాయిలను గుర్తించి వారు నేరం చేసినట్లు రుజువు చేసి,అరెస్ట్ చేసి సంబంధిత కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారన్నారు. ఈ కేసు విచారణ పూర్తయి నేరస్తులైన జొన్నలగడ్డ ప్రభుదాసు, జొన్నలగడ్డ అశోక్ కుమార్‌లకు 5 సం.ల కఠిన కారాగార శిక్ష రెండు వేలుజరిమానా,ఉప్పు రమేష్, సాతినేని శివపార్వతిలకు 5 సం.ల కఠిన కారాగార శిక్షరెండువేలు జరిమానా,దేవిశెట్టి మస్తాన్ రావు,అరతోటి ప్రసాద్‌లకు,1 సం,సాదారణ జైలు శిక్ష వెయ్యి జరిమానా విధిస్తున్నట్లు తీర్పు చెప్పారన్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా దర్యాప్తు అధికారులు భౌతిక ఆధారాలను కోర్టుకి సమర్పించి,ముద్దాయిలకి శిక్ష పడేలా చేసిన పోలీస్ అధికారులను,కోర్ట్ మానిటరింగ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ప్రత్యేకంగా అభినందించారు.

**జిల్లా ఎస్పి తుషార్ డూడీ**



# పశుగణన కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఏడి

**మాడుగుల నవంబర్ 6 నవభూమి** మండలం లోని తురువోలు గ్రామం లో జరుగుతున్న 21 వ పశు గణన కార్యక్రమాన్ని మాడుగుల ఏరియా పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్.వి.చిట్టి నాయుడు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈ నెల 28 వరకు మండలం లోని ప్రతి గ్రామంలో జరుగుతుందని అన్నారు. కాబట్టి పాడి రైతులు తమ పశు సంపద వివరాలను తమ గ్రామం లోని పశు వైద్య సిబ్బంది కి అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.కాబట్టి పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే మండలం లోని పెద గోగాడ పశు వైద్య శాల ను కూడా సందర్శించడం జరిగింది.



# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు వేగవంతం

## మండల బిజెపి అధ్యక్షుడు మండూరి బుజ్జి గోపాల్



**దెందులూరు నవంబర్ 6 నవభూమి** భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని దీనిలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల ప్రకారం దెందులూరు మండలం లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు వేగవంతంగా చేయడం జరుగుతుందని దెందులూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మండూరి బుజ్జి గోపాల్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొవ్వలి గ్రామానికి చెందిన ప్రముఖులు తపన సంస్థల చైర్మన్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి కి మండల అధ్యక్షులు మండూరి బుజ్జి గోపాల్ భారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యత్వం ను తపన చౌదరికి అందజేశారు. అనంతరం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దెందులూరు మండలానికి చెందిన చౌటుపల్లి విక్రమ్ కిషోర్ కు దెందులూరు మండల అధ్యక్షులు మండూరి బుజ్జి గోపాల్ విక్రమ కిషోర్ కు సభ్యత్వం నమోదు చేసి క్రియాశీల సభ్యత్వాన్ని అందజేశారు.భారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యత్వం నమోదు పత్రమునుఏలూరు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ కార్యాలయంలోకి వెళ్లి దెందులూరు మండల అధ్యక్షులు మండూరి బుజ్జిగోపాల్ అందచేశారు .కార్యక్రమనికి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షులు నిర్మలా కిషోర్ మరియు బీజేపీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# ఆటో ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి:ఎస్ఐ వెల్లడి

**బల్లికురవ, నవంబర్ 6 ( నవభూమి)** ఆటో ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన బల్లికురవ గ్రామానికి చెందిన పావులూరి హరిబాబు (60) సంవత్సరాలు బుధవారం మధ్యాహ్నం పొలం పనులు నిమిత్తం రోడ్డు పక్కనె నడుచుకుంటూ పొలం వెళుతుండగా చెన్నుపల్లి వైపు వెళ్తున్న ఆటో వెనక నుంచి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.వినుకొండ నుంచి గొర్రెలను తీసుకువచ్చి బల్లికురవలో దించి తిరిగి వినుకొండ వెళ్తున్న ఏపీ39టిహెచ్ 1076 నెంబర్ గల ఆటో బల్లికురవ నుండి చెన్నుపల్లి వెళ్లే రహదారి మధ్యలో నడిచి వెళుతున్న హరిబాబును ఢీ కొట్టింది.ఎస్ఐ జీవి చౌదరి ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.హరిబాబు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి:ఎస్సై ఖాదర్ బాషా



**అద్దంకి, నవంబర్ 6 (నవభూమి)** అద్దంకి పట్టణంలో భవాని సెంటర్ నందు బుధవారం సాయంత్రం ఎస్సై ఖాదర్ భాషా ద్విచక్ర వాహనాలు తనిఖీ చేశారు. వాహనదారుల లైసెన్సులను ఆయన పరిశీలించారు. వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించాలని తప్పనిసరిగా లైసెన్స్ ను కలిగి ఉండాలని ఎస్సై ఖాదర్ బాషా కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రమాదం సమయంలో హెల్మెట్ రక్షణగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. రోడ్డు భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఎస్సై సూచించారు. పోలీస్ వారికి సహకరించాలని ఆయన కోరారు.

# బొలెరోను ఢీకొన్న లారీ



**మేదరమెట్ల, నవంబర్ 6 ( నవభూమి)** మేదరమెట్ల జాతీయ రహదారి వద్ద బుధవారం వేకువజామున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రాజంపేట నుండి బొప్పాయి కాయల లోడుతో గుంటూరు వెళుతున్న బొలెరో ఆటో జాతీయ రహదారి వద్ద భ్రమరా వెంచర్ వద్దకు వచ్చేసరికి ముందు టైరు పగిలిపోవటంతో నెమ్మదించింది. ఈ క్రమంలో వెనక నుండి వస్తున్న లారీ బొలెరో ఆటో ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ఆటో, లారీ డామేజ్ అయ్యాయి. సమాచారం అందుకున్న హైవే పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

# జిల్లా ఇన్‌చార్జ్ మంత్రికి స్వాగతాలు.. వినతులు

**పులివెందుల, –నవభూమి:** జిల్లా పర్యటనకు వచ్చిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవితకు పలువురు టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అనంతపురం జిల్లా నుంచి కడపకు వెళుతూ మార్గమధ్యంలో పులివెందుల చేరుకున్న సవితకు టీడీపీ పులివెందుల నియోజకవర్గ ఇనచార్జి బీటెక్ రవి ఘన స్వాగతం పలికారు. అలాగే పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకట్రామిరెడ్డి, విజయకుమార్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.లింగాల: మంత్రి సవిత లింగాల మండలం అంబకపల్లె –ముదిగుబ్బ ఘాట్‌రోడ్డు వద్దకు చేరుకున్న సమయంలో బీటెక్ రవి టీడీపీ నాయకులతో కలిసి ఘనస్వాగతం పలికి కడప జిల్లాలోకి ఆహ్వానించారు.ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి వేంపల్లె పాపాఘ్ని నుంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని జిల్లా ఇనచార్జి మంత్రి సవితకు వేంపల్లె రైతులు విన్నవించారు. వేంపల్లె ఎన్టీఆర్ సర్కిల్ వద్ద టీడీపీ నేతలు, మండల కన్వీనర్ మునిరెడ్డి, మైనార్టీ కార్పొరేషన మాజీడైరెక్టర్ షబ్బీర్, రైతు విభాగ రాష్ట్ర నాయకులు జగన్నాథరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నందిపల్లె రామగంగిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, యువనాయకులు నామా వేమ తదితరులు ఘనస్వాగతం పలికారు.హనుమాన జంక్షనలో...వేంపల్లెలోని హనుమాన జక్షనలో మంత్రి సవితకు, బీటెక్ రవికి ఘనస్వాగతం పలికారు. జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి జయరామిరెడ్డి, వేంపల్లె పట్టణ అధ్యక్షుడు ఆర్వీ రమేష్, మాజీ మండల కన్వీనర్ మల్లంగి భాస్కర్‌రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, జయచంద్రారెడ్డి, ఎద్దు ల శేషారెడ్డి,రెడ్డి కిషోర్ తదితరులు ఘనస్వాగతం పలికారు. వేంపల్లె అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## జి.ఓ. నంబర్ 3పై ముఖ్యమంత్రి

# ఇచ్చినా మాట నిలబెట్టుకోవాలి

- ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం తేవాలి
- ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్

**కూనవరం నవభూమి న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి నిరుద్యోగులు,ఆదివాసి సంఘాల నాయకులు,ఆదివాసి ఉద్యోగ సంఘాల నాయకులు రాజకీయ నాయకులు రోడ్లు మీదకి ఎక్కి జి.ఓ. నంబర్ 3 స్థానంలో ఏజెన్సీ ఉద్యోగ నియామక చట్టం తేవాలని ధర్నాలు, నిరాహార దీక్షలు చేస్తూ ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు ఉంటున్నారు ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి.జోగారావు గారు అవేదన వ్యక్తం చేశారు.5 వ షెడ్యూల్ భూ భాగంలో ఆదివాసీలకు 100 శాతం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని రాజ్యాంగం లో ఉన్న వాటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. ఎలెక్షన్ ప్రచారంలో భాగంగా పాడేరు, అరకు వచ్చినా మన ముఖ్యమంత్రి కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే జి. ఓ.నంబర్ 3 అమలుకు చర్యలు తీసుకుంటాం అని చెప్పి జి. ఓ.నంబర్ 3 గురించి ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అంటే ఏమనుకోవాలని ప్రశ్నించారు.ఆదివాసి ఓట్ల కోసం మీరు గెలవడం కోసం మా వాళ్ళని మభ్యపెట్టడానికి హామీలు ఇచ్చరా అని మండిపడ్డారు. మెగా డి యస్సీ అని ఆదివాసీల ఉద్యోగాలను ఇతర కులాల వారికి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారా , ఆదివాసీల కోసం ప్రత్యేక డి యస్సీ ఇవ్వాలనీ తెలిసీ కూడా చోద్యం చూస్తున్నారు అని అన్నారు, తక్షణం ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం తేవాలని అన్నారు, లేదంటే ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ యువత పక్కదారి పట్టే అవకాశం ఉందని గుర్తు చేశారు. ఇప్పటికే ఏజెన్సీ వ్యాపితంగా ఆదివాసి సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం అవుతున్నారు. త్వరలో వారు తీసుకొనే నిర్ణయానికి ఆదివాసి సమాజం అంత రోడ్ల మీదకి వస్తారు అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఏజెన్సీ ఉద్యోగ నియామక చట్టం తేవాలని డిమాండ్ చేశారు. జి.ఓ.నంబర్ 3 తెస్తాను అని ముఖ్యమంత్రి మాట ఇచ్చారు. మాట నిలబెట్టు కుంటారా లేదా అని ప్రశ్నిస్తున్నము ? లేదంటే ఆదివాసి నిరుద్యోగులు, ఆదివాసీ సంఘాలు,ఆదివాసి ఉద్యోగ సంఘాల కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికీ సిద్దంగా ఉన్నారని హెచ్చరిస్తున్నము అని అన్నారు.



## బోరు మరమ్మత్తుకు సిద్ధం: సర్పంచ్ కళావతి



**మాడుగుల నవంబర్ 6 నవభూమి** గ్రామం లోని శివారు అడవిలో శ్రీ ఉబ్బలింగేశ్వర స్వామి ఆలయం వద్ద బోరు సరిగా పని చేయటం లేదని వార్త పత్రిక లో వచ్చిన వార్త కు బుధవారం ఉదయం గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి స్పందించారు. ఆలయానికి వచ్చే భక్తులకు , గిరిజన ప్రాంతాలకు వెళ్లి వచ్చే వాళ్ళకీ అందరికీ ఉపయోగపడే ఆ బోరు కి మరమ్మతు కి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. బోరు మరమ్మతు కు పనులు ప్రారంభిస్తామని తెలిపారు.సంబంధిత సిబ్బందికి ఆదేశాలిచ్చమని ఆమె తెలిపారు.

## రహదారులపై తిరుగుతున్న గోవులను యజమానులు వారి ఇళ్లలో ఉంచుకోవాలి

### బాపట్ల మున్సిపల్ కమిషనర్,జి.రఘునాథరెడ్డి



**బాపట్ల నవభూమి:** రహదారులపై తిరుగుతున్న గోవులను యజమానులు వారి ఇళ్లలో ఉంచుకోవాలని,అలా ఉంచని పక్షంలో గోవులను గోశాలకు తరలించడం జరుగుతుందని బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సింహాలకు స్టెరైజేషన్ ఆపరేషన్ ద్వారా పిల్లలు పుట్టకుండా చేస్తామన్నారు.ఈ విషయమై తెనాలి వారితో మాట్లాడటం జరిగిందని తెలిపారు. కోతుల విషయమై వాటిని పట్టి అడవులలో వదిలిపెట్టడానికి మద్రాసు వారితో మాట్లాడటం జరిగిందని తెలిపారు. రెండు లేక మూడు రోజుల్లో కోతులను పట్టే ప్రక్రియ ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

## అగ్ని భాధితునికి కూటమి నగదు సహాయం

### 5 వేల రూపాయలను విరాళంగా అందజేసిన కూటమి నాయకులు

**మాడుగుల నవంబర్ 6 నవభూమి** మండలం లోని లొవ పొన్నవోలు గ్రామంలో ఇటీవలే జరిగిన అగ్ని ప్రమాదం లో నిరుపేద కుటుంబానికి చెందిన పూరే గుడిసె కాలి బూడిదయ్యింది. ఇదే గ్రామానికి చెందిన పాము కన్నబాబు పూరి గుడిసె కాలిపోవడం తో తీవ్ర ఆర్థికంగా నష్టం మిగిల్చింది.బుదవారం పొన్నవోలు కూటమి నాయకులు 5 వేలు రూపాయలు విరాళం గా అగ్ని బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు యన్నంశెట్టి సత్యారావు జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు కేమిశెట్టి ఈశ్వర రావు టీడీపీ ప్రధాన కార్యదర్శి గండి పడాల సంతోష్ , వార్డు మెంబర్ కరెడ్ల శ్రీను మరియు జనసేన మండల ప్రధాన కార్యదర్శి కేమిశెట్టి గణేష్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రముఖ దేవాలయాలను సందర్శించిన ఎమ్మెల్యే

### ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు

### ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనతో మెలగాలని పిలుపు





**కౌతాళం, నవంబర్ 06(నవభూమి న్యూస్ ):** మండలంలోని ప్రముఖ దేవాలయాలను బుధవారం మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సందర్శించారు.మండలంలోని ఉరుకుందలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ బుడుముల దొడ్డి ఆంజనేయస్వామి, ఏరిగేరి పులిగోట్టఆంజనేయస్వామి మరియు సాయి బాబా దేవాలయాలను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనతో మెలగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల కార్యదర్శి దేశాయ్ ప్రహద చారి, పీయే వెంకట రామ రెడ్డి ,సర్పంచ్ పాల్ దినకర్, వైస్ ఎంపిపి బుజ్జీ స్వామి,ఉప సర్పచ్ సక్కరి తిక్కయ్య, మాజీ చైర్మన్ వడ్డే రమన్న, మాజీ సర్పంచ్ అవతారం,ఉమాపతి, సమ్మద్ , వెంకోబా, సుగురప్ప, పూజారి లింగన్న,వార్డ్ మెంబర్ రామకృష్ణ ,తయార్ , మసాల నాగరాజు,పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన..ధ్రుతి ఎండి

**అమరావతి, మేదరమెట్ల, నవంబర్ 6 ( నవభూమి)** మేదరమెట్ల గ్రామంలో ఢిల్లీ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన దృతి డేవలపర్స్ ఎం.డి రమేష్, మేదరమెట్ల గ్రామ సీనియర్ టిడిపి నాయకులు సింగంనేని. శ్రీనివాసరావు ( వాసు) బుధవారం రాష్ట్ర హెూంశాఖ మంత్రి అనిత ను రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చిన్న గ్రామాలలో ఇంటర్నేషనల్ విద్య సంస్థలు నెలకొల్పేందుకు కృషి చేస్తున్న ఎం.డి రమేష్ ను అభినందించారు. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా ఇలానే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని, అందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.



## కలెక్టర్ని కలిసిన ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్



**బాపట్ల-నవ భూమి :** బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళిని ఏపీ ఫుడ్ కమిషన్ చ్కెర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## ప్రభుత్వ అధికార లాంచనాలతో మాజీ మంత్రి రెడ్డి సత్యం మాస్టర్ అంత్యక్రియలు

**మాడుగుల నవంబర్ 6 నవభూమి** నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ అంత్యక్రియలు అధికార లాంఛనాలతో బుధవారం చీడికాడ మండలం లోని పెద గొగాడ గ్రామం లోని జరిగాయి. రాష్ట్ర టీడీపీ పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసు ఆయనకు నివాళులు అర్పించారు.సత్యం మాస్టర్ అంత్యక్రియ కార్యక్రమం లో ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి , మాజీ మంత్రి దాడి వీర భద్రరావు , మాజీ ఎమ్మెల్యే లు గవిరెడ్డి రామానాయుడు , పప్పల చలపతి రావు , రాష్ట్ర గృహాణ నిర్మాణ శాఖ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు పోలీస్ అధికారులు నియోజక వర్గానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





